సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 19, డిసెంబర్ 2024 పేజీలు - 8

మంత్రి ఉత్తమ్ కృషితో రూ.11.90 కోట్లతో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల

# నూతన భవనాల మంజూరుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా మంత్రి ఉత్తమ్ నిరంతర కషితో నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.11కోట్ల 90 లక్షలతో ఆయా కళాశాలలకు నూతన భవనాల మంజూరు కోసం బు'దవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ. 4.65 కోట్లతో జిప్లస్ ఫస్ట్ ఫ్లోర్ నూతన భవనం,రూ.7.25 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.త్వరలో ఆయా పనులకు టెండర్లు పిలిచి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేలా ఆయా శాఖల అ'దికారులకు మంత్రి ఆదేశాలు జారీచేశారు.

# ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతో విద్యార్థికి తీవ్ర గాయాలు

సంస్థాన్‌నారాయణపురం, మేజర్‌న్యూస్ : సర్వేల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంతో ఓ విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం నారాయణపురం మండలంలోని సర్వేల్ బాలుర గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న శివరాత్రి శామ్యుల్ అనే విధ్యార్ధి అల్పాహార సమయంలో విద్యార్థులందరికి రాగిజావ సర్వ్ చేసేందుకు గిన్నెను పైకి ఎత్తాగా ఒక్కసారిగా గిన్నె శామ్యుల్ కాళ్ళమీద పడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే శామ్యుల్‌ను చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వారి అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాదు తరలించారు. ఈ సంఘటనలో శామ్యూల్‌తో పాటు మరో ఇద్దరు కూడా గాయపడినట్లు తెలుస్తుంది. విద్యార్థులకు వడ్డించాల్సిన వంట మాస్టర్లు ఉండగా 8వ తరగతి విద్యార్థులతోనే నిత్యం వడ్డించడంతోనే ఈ సంఘటన జరిగినట్లు విద్యార్థులు తెలిపారు. జరిగిన ప్రమాదంపై గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంటేశంని వివరణ కోరగా విద్యార్థులు ఎవరు వడ్డించడం లేదని వంట వాళ్ళు వడ్డించే సమయంలో గిన్నె జారడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు.





# మాత శిశు మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్గొండ జిల్లా బ్యూరో

మాత శిశు మరణాలు లేని జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. బుధవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ పై నిర్వహించిన సమీక్ష సందర్భంగా మాట్లాడుతూ ప్రసవం సమయంలో, అలాగే ప్రసవానంతరం మాతృ మరణాలు, శిశు మరణాల వంటివి సంభవించకుండా చూసుకోవాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ తోపాటు, సంబంధిత శాఖల పై ఉందని అన్నారు. వైద్య సేవలలో నిర్లక్ష్యం వంటి కారణాల వల్ల ఏ తల్లి బాధపడకూడదని చెప్పారు. మాత, శిశు మరణాలు సంభవించకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం అయ్యే వరకు, అలాగే ప్రసవానంతరం కూడా పూర్తిగా వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడి ఎస్ కనుసన్నల్లో ఉండేలా నెలనెలా పరీక్షలు,ఇమునైజెషన్, పౌష్టికాహారం వంటివి అందించాలని, నిర్ధారిత సమయానికి ప్రసవం జరిగేలా చూడాలని, ప్రసవం సందర్భంగా ఎలాంటి జబ్బులకు గురికాకుండా తల్లిని అలాగే ప్రసవించిన తర్వాత బిడ్డను క్షేమంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. జిల్లాలో వైద్యుల ప్రెస్క్రిప్షన్ లేకుండానే కొన్ని మెడికల్ షాపులు, ఆసుపత్రులలో అబార్షన్ కిట్లు అమ్ముతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, వైద్యుల అనుమతి లేకుండా అబార్షన్ కిట్లు అమ్మడం, కొనడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. మనుషుల ప్రాణాలు కాపాడటమే వైద్యులు విధిగా పనిచేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉంది వైద్యులు సేవలందించాలని అన్నారు. ముఖ్యంగా మాతా, శిశు మరణాలను నివారించే విషయంలో ఇకపై ఏరియా ఆసుపత్రుల వారిగా, డివిజన్ల వారీగా సమీక్ష నిర్వహిస్తానని ఆమె తెలిపారు. ప్రసవ సమయంలో, ప్రసవానంతరం తల్లిదండ్రులు సరైన విధంగా జాగ్రత్తలు తీసుకోకపోవడం వంటి కారణాలవల్ల శిశు మరణాలు సంభవిస్తున్నాయని డాక్టర్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, జిల్లా వ్యాప్తంగా పుట్టిన శిశువుకి పాలివ్వడం, అదేవిధంగా జాగ్రత్తలు తీసుకునే విషయంపై అవగాహన కల్పించేందుకు లాక్టషన్ (చనుబాలివ్వడం) పై కౌన్సిలర్లను నియమించాలని ఆమె ఆదేశించారు. అలాగే ఫ్యామిలీ ప్లానింగ్, అబార్షన్ వంటి వాటి పట్ల పట్టణ స్థాయి మొదలుకొని గ్రామస్థాయి వరకు అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న మూడు వారాలు మిగతా 2లో

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన చింతపల్లి ఎంపీడీవోకు సోకాజ్ నోటీసు

## - ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పకడ్బంధీగా చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించడం, కిందిస్థాయి సిబ్బందికి యాప్ వివరాల నమోదుపై అవగాహన కల్పించనందుకు గాను నల్గొండ జిల్లా, చింతపల్లి ఎంపీడీవో సుజాతకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ చింతపల్లి మండలం, ఘాసిరాం తండా, నసర్లపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ మండలంలోని ఘాసిరాం తండాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు దారు ఇండ్లకు వెళ్లి సర్వే బృందం యాప్‌లో నమోదు చేసిన వివరాలను సెల్ఫోన్ ద్వారా పరిశీలించారు. రమావత్ శంకర్, కోర్ర సరిత తదితర దరఖాస్తుదారుల ఇళ్లను పరిశీలించి అక్కడ వివరాల నమోదు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ దరఖాసుదారుల ఇంటితో సహా తీసుకున్న ఫోటో, అలాగే ఇంటి ధృవపత్రాల అప్లోడింగ్ వివరాలను అడగగా, ఫోటో అప్‌లోడ్ చేయకపోవడం, ధ్రువపత్రాలు లేక తాత్కాలిక అప్లోడ్ చేయడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సిబ్బందికి యాప్ పరిశీలనపై ముందే అవగాహన ఎందుకు కల్పించలేదని, సర్వే పై గ్రామంలో ముందే ప్రజలకు చెప్పకపోవడం పై ఎంపిడిఓపై ఆగ్రహం వ్యక్తం చేసి షోకాజ్ నోటిస్ జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనకు సర్వే బృందాలు వచ్చినప్పుడు గ్రామాలలో తప్పనిసరిగా దరఖాస్తు దారు ఇంటి వద్ద ఉండాలని, ఇంటి ముందు నిలబడి ఫోటోతో సహా యాప్‌లో అప్లోడ్ చేసేలా ఫోటో దిగాలని, అంతేకాక ఇంటికి సంబంధించిన ధ్రువపత్రాలు, ఆధార్ తదితర దృవపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని పునరుద్ఘాటించారు. సర్వే బృందాలకు ఏ రోజు సర్వే నిర్వహించే ఇండ్ల దరఖాస్తుల వివరాల డాటాను మాత్రమే అప్లోడ్ చేయాల్సిందిగా గృహ నిర్మాణ

సూర్య విలేకరులు కావలెను
నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ టౌన్, మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ అర్బన్, మిర్యాలగూడ డివిజన్, చిట్యాల, నార్కట్‌పల్లి, గట్టుప్పల, గుడిపల్లి, తిప్పర్తి, మాడ్గులపల్లి, వేములపల్లి.
సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట టౌన్, మఠంపల్లి, హుజూర్‌నగర్, ఆత్మకూరు (ఎస్), మద్దిరాల, అర్వపల్లి, కోదాడ రూరల్.
యాదాద్రిభువనగిరి జిల్లాలోని మోటకొండూరు, వలిగొండ, రామన్నపేట, యాదగిరిగుట్ట, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, ఆత్మకూర్ (ఎం) ఆలేరు, విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.
సంప్రదించవలసిన నెంబరు
దోసపాటి సత్యనారాయణ
ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని భీమనపల్లి గ్రామంలో బుధవారం కంటే లింగస్వామి కన్నెస్వామి ఇంట్లో అయ్యప్ప స్వామికి మహా పడిపూజ కార్యక్రమాన్ని గురు స్వాములు అబ్దుల్ పూర్ మెట్టు మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, సిద్ధగోని నాగేష్ గౌడ్, మునుకుంట్ల శ్రీధర్ గౌడ్, యన్నం శివకుమార్ రచ్చ రామకృష్ణ, బొడిగ బాబు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు ప్రత్యేక అభిషేక కార్యక్రమాల నిర్వహించి 18 మెట్ల పూజా కార్యక్రమం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, అని రెడ్డి జగన్ రెడ్డి,కంటే రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ రమేష్ పుట్టినరోజు వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వరనగర్‌లోని శ్రీ పద్మావతి హాస్పిటల్ డాక్టర్ రమేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు హాస్పిటల్స్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు హాస్పిటల్ ఇన్చార్జ శ్రీనివాస్ రెడ్డి, మార్కెటింగ్ ఓంకార్, వెంకటేష్, రాజు, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన చింతపల్లి ఎంపీడీవోకు సోకాజ్ నోటీసు

(మొదటిపేజీ తరువాయి)

శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్ ను ఆదేశించారు. మాస్టర్ డేటాను సర్వే బృందాలకు ఇవ్వడం వల్ల వారు అయోమయానికి గురయ్యే అవకాశం ఉంటుందని, అందువల్ల సంబంధిత గ్రామానికి సంబంధించి, ఆ రోజు సర్వే నిర్వహించే ఇళ్లకు సంబంధించిన వివరాలు మాత్రమే ఆరోజు అప్లోడ్ చేయాలన్నారు. గతంలో ఏదైనా కారణం చేత ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా దరఖాస్తు చేసుకో లేకపోయిన వారు ఇప్పుడు ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన మీ-సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం నసర్లపల్లి గ్రామంలో సైతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పరిశీలించారు. దరఖాస్తుదారు లక్ష్మమ్మ ఇంటికి వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లా ? ఆర్‌సిసిన లేక పెంకుటిళ్ల అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే బృందం వచ్చినపుడు లక్ష్మమ్మ అందుబాటులో లేకపోవడంతో ఆమెను పిలిపించి ఫోటో దింపాలని సర్వే బృందానికి సూచించారు. ఇందిరమ్మండ్ల దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ ప్రజలకు తెలిపారు.అలాగే అధికారులు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, సిబ్బంది దరఖాస్తుల పరిశీలనకు సంబంధించిన సందేహాలను ఈ నెంబర్‌కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి. రాజ్ కుమార్, సర్వే బృందాలు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నాయి.

# 9వ రోజు కొనసాగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



భువనగిరి, మేజర్‌న్యూస్ : సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి. కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్రశిక్ష ఉద్యోగులు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మంత్రుల మాస్కులు ధరించి నిరసన వ్యక్తం చేశారు.పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సమ్మెకు ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యుడు తాటికొండ వెంకటరాజయ్య మద్దతు ప్రకటించి మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే వరకు ఎట్టి పరిస్థితుల్లో పోరాటం ఆపొద్దని పిలుపునిచ్చారు. మీ వెంటే ఉండి మీ సమస్య పరిష్కరించే వరకు ఎక్కడి వరకైనా పోరాటానికి సిద్ధమని ఆయన ఉద్ఘాటించారు. అనాధ పిల్లలు, దిక్కు మొక్కు లేని ఎందరో ఆడపిల్లలను చేరదీసి వారికి విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులను చేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులను రోడ్డు మీద తీసుకురావడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఎంతోమంది మేధావులను కళాకారులను తయారు చేసింది వీరిని విస్మరించవద్దని ఆయన అన్నారు. ఇంకా ఈ సమ్మెకు తెలంగాణ పెన్షనర్స్, విశ్రాంత ఉద్యోగుల సంఘం తరపున జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమేష్ బాబు బాలరాజ్ ఉపాధ్యక్షుడు బాలేశ్వర్ సంఘీభావం ప్రకటించారు. సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మధుబాబు సమ్మెకు మద్దతు ప్రకటించారు. సమాన పనికి సమాన వేతనంతో ప్రభుత్వం వారికి కల్పించే ప్రతి వేసలు బాటును కల్పించి, ప్రతినెల ఒకటో తారీఖున వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోని వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర ఉద్యోగుల సంఘం కార్యదర్శి తిరుపతి, నాగార్జున, అరుణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీలలో జిల్లా స్థాయి ఫుట్‌బాల్ జట్టుకు ఎంపిక



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : సీఎం కప్ సీనియర్ ఫుట్బాల్ జిల్లా జట్టుకు గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం మైనార్టీ గురుకుల కళాశాలకు చెందిన ఫయాజ్ మాలిక్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారూక్, పీఈటీ శ్రీను తెలిపారు. నల్గొండలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన ఫుట్బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడని తెలిపారు. విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

# మాత శిశు మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి

(మొదటిపేజీ తరువాయి)

మూడు డివిజన్లో వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి మాత శిశు సంరక్షణ పై సమీక్ష నిర్వహిస్తామని, ఈ సమావేశానికి సంబంధిత వైద్యాధికారులతోపాటు, సిడిపిఓ, జిల్లా సంక్షేమ అధికారి తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఎస్ఎన్‌సియు, ఐసియులలో సమస్యలు తీర్చేందుకు చర్యలు తీసుకుంటామని, అలాగే సీసీటీవీల ఏర్పాటు విషయమై చర్యలు తీసుకుం టామని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి ,జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణకుమారి సంబంధిత ఆస్పత్రుల వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# రాబోయేది ప్రజా పోరాటాల కాలమే

## ఎండి జహంగీర్, సిపిఎం జిల్లా కార్యదర్శి




భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి జిల్లా మహాసభలు డిసెంబర్ 15, 16, 17 తేదీలలో చౌటుప్పల పట్టణంలోని ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో 320 మంది ప్రతినిధులతో అత్యంత ఉత్సాహపూరితంగా జిల్లా మూడవ మహాసభలు నిర్వహించుకుని మహాసభలలో ప్రజా సమస్యలపై, జిల్లా సమగ్రాభివృద్ధిపై అనేక తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాటాలను చేయడం కోసం సిపిఎం ముందుంటుందని రాబోయేది ప్రజా పోరాటాల కాలమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. బుధవారం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం జిల్లా మూడవ మహాసభలలో జిల్లా సమగ్రాభివృద్ధి చిన్న నీటి ప్రాజెక్టులు, ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే పరిశ్రమలపై, కార్మికుల కనీస వేతనాలు, విద్యా ఉపాధి వైద్యం, మహిళా సంరక్షణ, వ్యవసాయ రైతు సమస్యలపై అనేక తీర్మానాలు భవిష్యత్ కార్యాచరణ తీసుకున్నామని వారు అన్నారు. అదేవిధంగా రామన్నపేట మండలంలో నిర్మించే తలపెట్టిన అంబుజా సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలకు సిపిఎం శ్రీకారం చుట్టబోతుందని సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు వల్ల చుట్టుపక్కల ఉండే అనేక గ్రామాలు, వ్యవసాయం, చేతివృత్తులు, పాడి పరిశ్రమ, ప్రజల ఆరోగ్యం దెబ్బతిని రామన్నపేట మండలం మొత్తం నోమ్ జోన్‌గా మారే పరిస్థితి వస్తుందని దీనిపై మహాసభలలో ప్రత్యేక తీర్మానాన్ని పెట్టి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించామని వారు అన్నారు. అదేవిధంగా జిల్లాను పట్టిపీడిస్తున్న మూసి ప్రక్షాళన గోదావరి జలల సాధన కోసం, బస్వాపూర్ రిజర్వాయర్ పూర్తి కోసం ఇంకా ప్రభుత్వం 500 కోట్లు కేటాయించాలని పోరాటం, త్రిబుల్ ఆర్, భద్రాచలం, గౌరెల్లి భూ నిర్వాసితుల పోరాటం, రాచకొండ భూములు స.నెం 273,106,96లలో అనేక మంది పేద రైతులు 1000 ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్న రైతులందరికి పట్టా పాస్ పుస్తకాల కోసం పోరాటం తీసుకుంటామని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని, చిన్న నీటి ప్రాజెక్టులైన పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, బునాదిగాని, ఆసిఫ్ నహార్ కాలువల పూర్తి కోసం ప్రజా పోరాటాలు తీసుకుంటామని వివిధ రంగాలలో పనిచేసే ప్రతి కార్మికునికి కనీస వేతనం 26,000 రూ.ల కోసం కార్మిక ఉద్యమాలు, మహిళలపై జరుగుతున్న హింస, దారుణాలపై ఆందోళన పోరాటాలు నిర్వహించి జిల్లాలో ప్రతిపక్ష పార్టీగా సిపిఎం ను మరింత ముందుకు తీసుకుపోతామని సిపిఎం చేసే ప్రజా పోరాటాలలో ప్రజలందరూ భాగస్వాములు అయ్యే విధంగా సిపిఎం శ్రేణులు, నాయకత్వం గ్రామాలలో ప్రజా సమస్యలపై కేంద్రీకరించి పనిచేస్తుందని రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటాలని వారు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో రాబోయే కాలం అంతా ప్రజా పోరాటాల కాలనీ అని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేష్, నాయకులు వనం రాజు, వల్లభుదాసు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 19న జరిగే

# మాదిగల గర్జన సభను విజయవంతం చేయాలి

### ఏబిసిడి వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

### ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ



కోదాడ, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణ అమలుకు మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ దక్షిణా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెటి లక్ష్మణ్ మాదిగలు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో ఈనెల 13 నుంచి కోదాడ నియోజకవర్గంలో మాదిగలను చైతన్యపరిచేందుకు చేపట్టిన బైక్ ర్యాలీ ముగింపు సందర్భంగా పట్టణంలో అంబేద్కర్ కాలనీ నుండి భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. వర్గీకరణ చేసిన తర్వాతనేఉద్యోగ నియామకాలు చేపట్టాలని ప్రస్తుతం శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జనవరి 19న జరిగేమాదిగల గర్జన సభకు గ్రామస్థాయి నుండి మాదిగలంతా ఐక్యమై తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం,పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, కౌన్సిలర్ గంధం యాదగిరి, కంభంపాటి శ్రీను, గంధం పాండు, రంగయ్య, పిడమర్తి బాబురావు, ఏర్పుల శ్రావణ్, విజయభాస్కర్, ముక్కంటి, వెంకటనారాయణ, కందుకూరి నాగేశ్వరరావు, స్వామి, ప్రసాద్, కొత్తపల్లి నరహరి, పంది వెంకటి,వినయ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

# జెండా మారింది పాలకులు మారారు కానీ పరిపాలన మారలేదు

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి

### 100 మంది అనుచరగణంతో బిజెపి తీర్థం పుచ్చుకున్న యువ వ్యాపారవేత్త గోలి లింగస్వామి

### రాబోయే ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగురాలి



మునుగోడు.మేజర్ న్యూస్ః జెండా మారింది పాలకులు మారారు కానీ పరిపాలన మాత్రం మారలేదని బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. బుధవారం మండలంలోని ఇప్పర్థి గ్రామానికి చెందిన యువ వ్యాపారవేత్త గొలి లింగ స్వామి 100 మంది అనుచరగణంతో బిజెపి పార్టీలో చేరగా ఆయన వారికి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ బలమైన శక్తిగా తయారు అయిందన్నారు. ప్రధాని మోది చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతోనే 29 రాష్ట్రాలలో బిజెపి గెలిచిందన్నారు. కేంద్రంలో ప్రతి పక్ష హోదా లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అనేక అసత్య ప్రచారాలు కుట్రలు కుతంత్రాలు చేసిన కేంద్రంలో మూడవ సారి గెలుపును ఎవరు అపలేదన్నారు. నరేంద్ర మోది నాయకత్వాన్ని మెచ్చి బిజెపి పార్టీలో యువత స్వచ్ఛందంగా చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటే నని లేపాయికారీ ఒప్పందాలతో అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల పక్షాన పోరాటం చేసేది బిజెపి పార్టీనే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పేరుతో గారడి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల కోసమే ఇందిరమ్మ కమిటీలని వేశారని దుయ్యబడ్డారు. రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజా సమస్యలని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మునుగోడు మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగ వర్షిత్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్, చండూరు మున్సిపల్ అధ్యక్షులు సత్యం, కల్వకుంట్ల తాజా మాజీ సర్పంచ్ పగిళ్ళ బిక్షం, ప్రచార కార్యదర్శి బోబ్బిలి యాదయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు పందుల యాదయ్య, యువ మోర్చా మండల అధ్యక్షులు కారింగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

దామరచర్ల,మేజర్‌న్యూస్ః గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు వాడపల్లి శ్రీరాములు, జీపీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి జహీరుద్దీన్‌లు రాష్ట్ర



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ, రెండు రోజులు నిరసన కార్యక్రమాలు చేయాలని సిఐటియూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం నందు సిఐటియూ,ఇతర సంఘాల నాయకులు, జేఏసీ నాయకులు,గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ ఎంపిడివోకు వినతిపత్రాన్ని అందచేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు.కార్యక్రమంలో ముడుసు సైదులు, గుండె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన నాయకులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు కాస శంకర్ యాదవ్ తండ్రి కాస కృష్ణయ్య మృతి చెందగా బుధవారం వారి దశదినకర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, తుంగతుర్తి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, దేవాలయ కమిటీ చైర్మన్ గోరుగంటి రామచంద్రరావు, నాయకులు బండపల్లి సాగర్, గాజుల వెంకటయ్య,ఇరుగు కిరణ్, వేల్పుల ఉదయ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుల మధ్య సుకృత అతార్ జన్మదిన వేడుకలు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల పరిధిలోని స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాధాశ్రమంలో బుధవారం కోదాడ పట్టణానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు కేతిరెడ్డి రాంరెడ్డి, వరలక్ష్మి ల మనవడు సుక్రుత్ ఆతార్ మొదటి పుట్టినరోజు వేడుకలను బుధవారం శనగల రాధాకృష్ణ ఆశ్రమంలోని అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాధ,మానసిక వికలాంగుల పిల్లల మధ్య తమ మనవడి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ఎంతోమంది నిర్భాగ్యులను చేరదీసి ఆశ్రయం కల్పిస్తున్న శనగల జగన్మోహన్ ను సంస్థ సిబ్బందిని ఈ సందర్భంగా వారు అభినందించారు. అనాధ పిల్లలకు తన వంతు సహాయ సహకారాలుఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కృష్ణ కాంత్, నిహారిక కుటుంబ సభ్యులు ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

సంస్థాన్ నారాయణపురం, మేజర్‌న్యూస్ ః నారాయణపురం మండల కేంద్రానికి చెందిన నూకం గాలయ్య పెద్ద కుమారుడు గత మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. బుధవారం విషయం తెలుసుకున్న మాతృదేవోభవ అనాధాశ్రమ నిర్వాహకులు గట్టు గిరి స్పందించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.10000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఎల్లప్పుడు మా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల సత్యనారాయణ, ఉప్పారగోని పెద్ద యాదయ్య, ఉప్పారమోని చిరంజీవి, చింతల బుగ్గయ్య, చెక్క కిరణ్ పాల్గొన్నారు.



## శ్రీ శబరి కొండ మణికంఠ స్వామి దేవాలయంలో

# 18వ మండల మహా పడిపూజ






చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శ్రీ శబరి కొండ మణికంఠ స్వామి దేవాలయంలో 18వ మండల మహా పడిపూజ కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయము శ్రీ గణపతి హెూమం, గణపతి పూజ, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజ, అనంతరము వందలాది మహిళలచే శ్రీ మహాలక్ష్మి కుంకుమార్చన నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం లక్ష పుష్పార్చనలో గురుస్వాములు, అయ్యప్ప స్వా ములు, వేద బ్రాహ్మణులు పాల్గొన్నారు. అష్టాదశ దేవతల కలశ స్థాపన చేశారు. సహస్రనామార్చన, స్వామివారికి నైవేద్యం ఏర్పాటు చేశారు. పడి ప్రజ్వలన అనంతరము అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. అయ్యప్ప నామస్మరణలతో శబరి కొండ పరిసరాలు మారి మ్రోగి పోయినాయి. వచ్చిన దాతలను పార్టీల నాయకులను అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అయ్యప్ప గురు స్వాములు, బ్రాహ్మణులు ఆశీర్వదించారు. మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, మద్దెల కృష్ణ, గురుస్వాములు జగతయ్య స్వామి, కనిగిరి గోవర్ధన్ స్వామి, సుధాకర్ స్వామి, మట్ట యాదయ్య స్వామి, మట్ట జంగయ్య స్వామి, ఇడుకుల్ల భరత్, జగన్ స్వామి, వినీత్ స్వామి, పురోహితులు పవన్ శర్మ, ప్రవీణ్ శర్మ, శ్రీకాంత్ శర్మ, పాండియన్ పంతులు, వందలాది మంది అయ్యప్ప భక్తులు, వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు తదితరులు ఉన్నారు. సాయంత్రము అయ్యప్పను వందలాది మంది అయ్యప్ప భక్తుల సమక్షంలో మాల్ మార్కెట్లో రథాన్ని ఊరేగించారు. రకరకాల పూలతో అలంకరించారు. రథోత్సవంలో అయ్యప్ప సేవా సమితి కమిటీ సభ్యులు, స్వాములు, వ్యాపారస్తులు, భక్తులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. మాల్ మార్కెట్లో మహిళలు అయ్యప్ప రథానికి మంగళ హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

# గ్రంథాలయాలకు మరిన్ని సౌకర్యాలు సమకూరుస్తాం

## యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి రెహమాన్ చిస్తీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న అన్ని గ్రంథాలయాలకు త్వరలో కావలసిన సౌకర్యాలను సమకూర్చి పాఠకులకు మరింత సౌకర్యవంతంగా గ్రంథాలయాలను తీర్చిదిద్దుతామని జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన అధ్యక్షులు ఎండి రెహమాన్ చిస్తీ అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని గ్రంథాలయాల్లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పాఠకుల కోరిక మేరకు మరిన్ని సౌకర్యాలు సమకూరుస్తామని అన్నారు. యాదగిరిగుట్ట గ్రంథాలయంలో రెండు కంప్యూటర్లు, ఫ్యాన్లు, కుర్చీలు, టేబుల్లు సమకూర్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా స్థానిక మున్సిపల్ చైర్మన్‌ను కలిసామని గ్రంథాలయానికి మున్సిపాలిటీ నుండి రావాల్సిన సెస్ బకాయిలను చెల్లించాలని కోరామని అన్నారు. వీరు ఈ వచ్చే బడ్జెట్లో తప్పనిసరిగా ఈ అంశాన్ని ప్రస్తావించి గ్రంథాలయానికి రావలసిన నిధులను విడుదల చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. జిల్లాలో ఉన్న అన్ని గ్రంథాలయాలను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా తీర్చిదిద్ది పాఠకులకు ఉపయోగపడేలా మరిన్ని సంఖ్యలో పుస్తకాలను తెప్పిస్తామని అన్నారు. పోటీ పరీక్షలకు తయారవుతున్న విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను కూడా తెప్పించనుందామని అన్నారు. అంతకుముందు ఆయన యాదగిరిగుట్ట గ్రంథాలయాన్ని సందర్శించి పాఠకులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కావలసిన సౌకర్యాలను గురించి ఆరో తీశారు. అనంతరం పుస్తకాలను రికార్డులను పరిశీలించారు. ఆ తర్వాత మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని మున్సిపల్ చైర్మన్ తో సమావేశమయ్యారు. గ్రంథాలయానికి రావాల్సిన సెస్ బకాయిలను విడుదల చేయాల్సిందిగా కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక కాంగ్రెస్ నాయకులు శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి ఎం.సుధీర్, యాదగిరిగుట్ట గ్రంథాలయ అధికారి రుకోధర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి సన్నిధిలో వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం గోదాదేవికి తిరుప్పావై కార్యక్రమం నిర్వహించి దనుర్మాసోత్సవాలు ఆలయ అర్చకులు ప్రారంభించారు. ప్రారంభమైన దనుర్మాసోత్సవాలు వచ్చే నెల 14వ తేదీ వరకు 30 రోజుల పాటు ధనుర్మాస జరగనున్నాయి. వేడుకల్లో భాగంగా నెలరోజులు సూర్యోదయానికి ముందు ఉదయం 5 గంటల నుండి 5.45 గంటల వరకు గోదాదేవికి తిరుప్పావై కార్యక్రమం, వ్రతపర్వం, మార్గళి, పాశురాల పఠనం నిర్వహిస్తారు. మొదటిరోజు గోదాదేవికి తిరుప్పావై కార్యక్రమం మంగళ వాయిద్యాల నడుమ పాశురాల పఠనం చేశారు. బుధవారం మూడవరోజు ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఉదయాన్నే మహిళలు మంగళ హారతిలతో ఈ నెల రోజులపాటు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. దనుర్మాసోత్సవాల్లో భాగంగా వచ్చే నెల 13న రాత్రి 7గంటలకు గోదాదేవి కళ్యాణం, వచ్చే 14న ఉదయం 11.30 గంటలకు ఓడి బియ్యం కార్యక్రమం

# కన్నుల పండుగగా అయ్యప్ప రథోత్సవం

## మాల్ మార్కెట్‌లో రథం ఊరేగింపు

## అయ్యప్ప నామస్మరణతో మారు మ్రోగిపోయిన మాల్ పరిసర గ్రామాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొం డ్ల రిజర్వాయర్ సమీపంలోని శ్రీ శబరికొండ మణికంఠ స్వా మి దేవాలయంలో 18వ మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా సాయంత్రము మాల్ వెంక టేశ్వర్ నగర్‌లోని రథాన్ని పుర వీధుల గుండా ఊరేగించారు. భక్తులు, మహిళలు హారతులతో పూజలు నిర్వహించారు. కనిగిరి గోవర్ధన్, జగతయ్య చారి, మట్ట యాదయ్య, భరత్ స్వామి, ప్రవీణ్ శర్మ, మద్దెల కృష్ణ, పి.కృష్ణ, శ్రీకాంత్, శివ, చింటూ, సుధాకర్, న్యూ భారత్ హోటల్ లక్ష్మణ్ గురుస్వామి, బాధపెల్లి నిరంజన్ గౌడ్, అయ్యప్ప గురుస్వాములు, వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తులు, వివిధ పార్టీల నాయకులు, కిరాణా అసోసియేషన్ సభ్యులు, మహిళలు, వ్యాపారస్తులు, తదితరులు ఉన్నారు. సాయంత్రం కోలాటాలు, భజనలతో రథాన్ని ఊరేగించారు.

# పదవ తరగతిలో విద్యార్థులు 100% ఫలితాలు సాధించాలి

## జిల్లా ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ



భువనగిరి, మేజర్‌న్యూస్ : పదవ తరగతి అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు బోర్డు పరీక్షలో వంద శాతం మార్కులు సాధించాలని జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి కే.సత్యనారాయణ బుధవారం జీవశాస్త్ర జిల్లాస్థాయి ప్రతిభ పోటీలు గవర్నమెంట్ హైస్కూల్ బీచ్ మొహల్లా పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జీవశాస్త్ర ఫోరం జిల్లా వారు నిర్వహించగా ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతి ఎమ్ భవాని జెడ్‌పిహెచ్‌ఎస్ చౌటుప్పల్, పట్టించుకున్నారు. ద్వితీయ బహుమతి వి.నిహారిక కేజీబీవీ అడ్డగూడూరు పాఠశాల విద్యార్థిని తెలుగు మీడియంలో ప్రథమ బహుమతి, తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కొంతం కీర్తన ద్వితీయ బహుమతి, జెడ్‌పిహెచ్‌ఎస్ ఎన్నారం పాఠశాల ఇంగ్లీష్ మీడియంలో కన్సోలేషన్ బహుమతి టీఎస్ ఆర్‌జెసి గర్ల్స్ చౌటుప్పల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి కే.సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవశాస్త్రం పై విజ్ఞానాన్ని పెంపొందించుకొని అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్‌ఓ శ్రీనివాస్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం భాస్కర్, తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షుడు కొరుటూరు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పొదిల విజయ ప్రతాప్,రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ బాసెట్టి విష్ణు, జిల్లాలోని వివిధ పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు,వివిధ మండలాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బుర్రి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలోని శ్రీనగర్‌కాలనీలో గల మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో బుధవారం శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప గురుస్వాములు, అర్చక స్వాములు శాస్త్రయుక్తంగా అభిషేకాలు,మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించగా ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి- చైతన్య దంపతులు, కుటుంబ సభ్యులు ఈ మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనగా అభిషేకాలు నిర్వహించిగా పంచామృతాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించారు. పదునెట్టాంబరి పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన ప్రసాదం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప గురు స్వాములు, స్వాముల అందరి సహకారంతో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులతో పట్టణ ప్రజలంతా సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ పట్టణాన్ని ఆదర్శం మున్సిపాలిటీగా తీర్చిదిద్దానని అన్నారు.



కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, శ్యామ్ గురు స్వామి, కొలను రవికుమార్, అశోక్, మేడం విశ్వ ప్రసాద్, రాంపాటి శ్రీను గురు స్వామి, కోమటిరెడ్డి పృధ్విధర్ రెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, పలువురు అయ్యప్ప గురు స్వాములు, స్వాములు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఈ నెల 20న క్రికెట్ ఫైనల్ పోటీలు : రమేష్, మోహన్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో నల్గొండ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 క్వార్టర్స్ ఫైనల్ క్రికెట్ పోటీలు ఉత్కంఠంగా భరితంగా కొనసాగుతున్నాయి. బుధవారం క్వార్టర్ ఫైనల్స్ పోటీలు జరగగా ఇరుజట్లు పోటా పోటీగా రన్స్ చేశాయి. మొత్తం తొమ్మిది జట్లు క్వార్టర్ ఫైనాన్‌లో పాల్గొన్నాయి. బుధవారం జరిగిన పోటీలను నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 18 రోజులుగా జరుగుతున్న ఈ పోటీలకు విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈనెల 19న సెమీఫైనల్, 20వ తేదీన ఫైనల్ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. అనంతరం బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కోమట రెడ్డి వెంకటరెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు హాజరవుతారని అన్నారు. కార్యక్ర మంలో పలువురు కౌన్సిలర్లు, ఆర్గనైజర్స్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, భువనగిరి ప్రభాకర్, ముత్తినేని నాగేశ్వరరావు, జూలకంటి శ్రీనివాస్, జేరిపోతుల భాస్కర్ గౌడ్,ఆలకుంట్ల మోహన్ బాబు, కత్తుల కోటి, గాలి నాగరాజు,మామిడి కార్తీక్, పాదం అనిల్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పాలకూరి శ్రీధర్, వెంకట్ రెడ్డి,ఏర్పుల శ్రవణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30న సిపిఐ బహిరంగ సభ : పల్లా వెంకటరెడ్డి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా భూస్వామ్య పెట్టుబడిదారి విధానం వ్యతిరేకంగా 100 సంవత్సరాల కాలంగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించి సుదీర్ఘ పోరాట చరిత కలిగిన పార్టీ సిపిఐ అపార్టీ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని మగ్దూమ్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ వంద వసంతాల బహిరంగ సభ కరపత్రం ను విడుదల చేశారు. ఈసందర్బంగా వెంకట రెడ్డి మాట్లాడుతూ 1925డిసెంబర్ 26న కన్పూర్ లో భారత కమ్యూనిస్టు పార్టీగా ఆవిర్భావించి దేశంలో కష్టజీవుల పక్షాన కార్మిక, రైతాంగ, మహిళా, విద్యార్థి, యువజన హక్కుల కోసం నిరంతరం పోరాట నిర్వహిస్తూ ఆర్థిక అసమానతలు లేని సోషలిస్టు సమాజం కోసం అనేక త్యాగాలతో నిర్మితమైన పార్టీ సిపిఐ అన్నారు. అదేవిదంగా కమ్యూనిస్టు పార్టీ చీలిక వలన కమ్యూనిస్టు లకు కొంత నష్టం జరిగిన ప్రజల హక్కుల కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. 100 సంవత్సరాల సందర్బంగా చిలిపోయిన కమ్యూనిస్టు లు ఐక్యత అయితే పాలక పార్టీలకు ప్రత్యామ్నాయ పార్టీగా ఉండబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిపిఐ 100 వసంతాల బహిరంగ సభ నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్‌జి కళాశాల మైదానంలో ఈనెల 30న నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సిపిఐ 100 వసంతాల సందర్భంగా సిపిఐ బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నల్లగొండ జిల్లా తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం వారసత్వ ఉద్యమాల ఖిల్లా అన్నారు. సందర్బంగా డిసెంబర్ 30న జరిగే సిపిఐ బహిరంగ సభకు సిపిఐ శ్రేణులతో పాటు కమ్యూనిస్టు అభిమానులు నూతన ఉత్తేజంతో తరలి రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

***జమిలి మోదీ నియంతృత్వానికి నిదర్శనం***

దేశంలో ప్రజలను జమ్మికులు చేసే మూడోసారి అధికారంలోకి చేపట్టిన మోడీ ప్రభుత్వం మళ్లీ జమిలి ఎన్నికల నిర్వహించాలని పార్లమెంట్లో బిల్లు తీసుకురావడానికి సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని ధ్వంసం చేయడం కోసమే ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశాన్ని తెరమీద తీసుకురావడం జరిగిందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద విధానాలను అమలు చేయడమే కాకుండా రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న బిజెపి తర ప్రభుత్వాలను పడగొట్టి తమ ప్రభుత్వ ఏర్పరచుకునేందుకు అనేక కుట్రలు చేయడం జరిగిందని ఈ నేపథ్యంలో జెమిలి ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. దేశంలో ఇండియాకుటంలోన అన్ని పార్టీలతో పాటు సిపిఐ కూడా జమిలి ఎన్నిక బిల్లును వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, సినియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి ఉజ్జిని రత్నాకర్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, ఆర్ అంజచారి, బంటు వెంకటేశ్వర్లు, బొల్గురి నర్సింహా, తీర్పారి వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గాదెపాక రమేష్, కెఎస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారము గురుస్వామి అంకం మురళి ఆధ్వర్యంలో ఐదుగురు అయ్యప్ప స్వాములు శబరి యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా స్వామి వారికి సర్వాభిషేకాలు నిర్వహించి అనంతరం ఇరుముడులు కట్టుకొని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం శబరి యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తండ వెంకటేష్, బోడిగే బాబు, బుడిగ లింగం, తండ రమేష్,స్వాముల అంకం సాయి, నవీన్, మైల మధు, విశాల్ తదితరులు ఉన్నారు.

# కుక్కలు, కోతుల బెడదను నివారించాలి : సిపిఐ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో ప్రజలకు,విద్యార్థులకు ఇబ్బందిగా తయారైన కుక్కలను, కోతుల బెడద నివారించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్‌కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గసభ్యులు కళ్ళెం కృష్ణ,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య,సిపిఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, కార్యవర్గ సభ్యులు గోరేటి రాములు, పేరబోయిన బంగారు, రాయగిరి బాలకిషన్, గోపగాని రాజు, మాటూరి మల్లయ్య, అనంతుల నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి లక్ష్మయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవి రెడ్డి నర్సిరెడ్డి బుధవారం 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూలూరి కేశవాచారి, బత్తిని వెంకటేష్, కందుకూరి శ్రీకాంత్, శ్రీను, రామన్న, ముత్తయ్య పాల్గొన్నారు.

# విజ్ఞాన, విహార యాత్రకు బయలుదేరిన విద్యార్థులు



సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట మండలం ఇమాంపేట కెజిబివి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం విజ్ఞాన, విహార యాత్రకు బయలుదేరారు. యాత్రలో భాగంగా రామప్ప దేవాలయం, లక్కవరం, భద్రకాళీ దేవాలయం, వెయ్యి స్తంబాల దేవాలయాలను సందర్శించనున్నారు. నాలుగు బస్సులలో యాత్రకు బయలుదేరిన 200 మంది విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు స్నాక్స్, టిఫిన్స్, భోజన సౌకర్యం పటేష్ రమేష్‌రెడ్డి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యాత్రకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీలింగమంతుల స్వామి జాతరకు పకడ్భందీగా ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



చివ్వెంల, మేజర్‌న్యూస్ : శ్రీలింగమంతుల స్వామి జాతర ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటి పరిధిలోని ఐదవ వార్డులోని శ్రీలింగమంతుల స్వామి దేవాలయాన్ని అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. ఫిబ్రవరి 2025 వ సంవత్సరంలో జరుగు శ్రీలింగమంతుల స్వామి జాతర ఫిబ్రవరి 2వ తారీఖున దిష్టిపూజ నిర్వహిస్తారని, ఫిబ్రవరి 16, 17, 18, 19, 20 తేదీలలో జాతర నిర్వహించబడుతుందని వివరించారు. జాతర ఏర్పాట్ల కొరకు ప్రతి కార్యక్రమానికి ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయాలని, అధికారులు జాతర సజావుగా నిర్వహించడానికి కావల్సిన పనుల అంచనా విలువలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. జాతర జరుగు అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు ఉండాలని, పర్యవేక్షణకు ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్ గుడిపైన క్రింద ఏర్పాటు చేయాలన్నారు. అన్ని ప్రాంతాలను కవర్ చేస్తూ పబ్లిక్ ఎటన్షేషన్ సిస్టం ఏర్పాటు చేయాలని చెప్పారు. జాతరలో పనిచేసే సిబ్బంది అందరికీ పాసులు ఉండాలని తెలిపారు. వాలెంటీర్స్ అందరికీ పోలీసు అప్రూవల్ కార్డ్స్ ఉండాలన్నారు. దేవాలయం వద్ద ప్రోటోకాల్ కొరకు ఒక అధికారిని నియమించాలన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రత్యేక అధికారులు వచ్చినప్పుడు ప్రత్యేక దర్శన ఏర్పాట్ల కొరకు ఒక అధికారి నియమించాలని తెలిపారు. మంచినీరు నిరంతరంగా ప్రజలకు అందేలా ఏర్పాట్లు ఉండాలని, మంచినీరు వద్ద సోప్ పీట్స్ సిద్ధం చేయాలని వివరించారు. రెవెన్యూపరంగా టెంపుల్ ఏరియా, చుట్టూ ఉన్న భూములకు సంబంధించిన మ్యాప్‌ను సిద్ధం చేయాలన్నారు. రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో పార్కింగ్, ఎగ్జిబిషన్ ప్రదేశాలు, భోజనాలు చేయు ప్రదేశాలను గూగూల్ స్కెచ్ తయారు చేసి అందించాలన్నారు. గుడిపైన ఏర్పాట్లను దేవాదాయ శాఖ, గుడికింద ప్రాంతాలను మున్సిపల్ అధికారులు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. దేవాదాయ శాఖ, ఆర్ అండ్ బి అధికారులు గుడిపక్కన గల కోనేరుకు, గుడి చుట్టూ ఉన్న రహదారులకు బారికెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దేవాలయం పైన జాతర చుట్టుపక్కల రహదారులకు సుందరీకరణ చేయాలని, కోనేరు వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని ప్రాంతాలలో సెక్యూర్ లైటింగ్, ప్రాంతాల వారీగా, ప్రదేశాల వారీగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. జాతర జరుగు సమయంలో ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుటకు పారిశుద్ధ్య కార్మికులు పైన దేవాదాయ శాఖ వారు, గుడికి క్రింద మున్సిపల్, ఎంపిడిఓలు చూడాలన్నారు. జాతరకు వచ్చు అన్ని రహదారులను పంచాయితీరాజ్ శాఖాధికారులు పరిశీలించి సిద్ధం చేయాలన్నారు. దేవాలయం వద్ద గుడిపైన హెల్త్ క్యాంప్, గుడి కింద భాగంలో కూడా ఒక హెల్త్ క్యాంప్ ఏర్పాటు, ఎపడమిక్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు తెలిపారు. దేవాలయానికి పరిసర ప్రాంతానికి మంచి రంగులు వేయాలని అలాగే గుడిపైన జాతర గుర్తుగా బెలూన్ ప్రదర్శించాలన్నారు. గుడిపైన చలవ పందిళ్లు ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. జాతర విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్భందిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాస్, ఐదవ వార్డు కౌన్సిలర్ భాష, డిఎస్పీ రవి, ఈఓ కుశలయ్య, ఆలయ పూజారులు శ్రీశైలం, శ్రీను, తహశీల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ శ్రీధర్, మిషన్ భగీరథ అధికారులు ఇంట్రా శ్రీనివాస్, గ్రిడ్ అధికారి అరుణాకర్ రెడ్డి, ఎంపిడిఓలు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థలను రద్దు చేయాలి




సూర్యాపేట, మేజర్‌న్యూస్ : వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న నారాయణ, విద్యా సంస్థలను రాష్ట్రవ్యాప్తంగా రద్దు చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయంగా మారి విద్యార్థుల ప్రాణాలను బలి తీసుకుంటుంది. విచ్చలవిడిగా ఏర్పాటు ఆయన కార్పోరేట్ నారాయణ విద్యాసంస్థల దోపిడీ వ్యవహారమన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులే లక్ష్యంగా చేసుకొని వారి వద్ద లక్షల రూపాయలు దండుకుంటున్నాయని విమర్శించారు. కార్పోరేట్ వ్యవస్థలు ఆర్థికంగా, విద్యార్థులను మానసికంగా ముప్పు తిప్పులు పెడుతున్నాయన్నారు. ర్యాంకుల పేరిట ఒత్తిడికి గురిచేసి ఆత్మహత్యలకు పాల్పడేలా ప్రేరేపిస్తున్నాయని ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని నారాయణ కళాశాల దోపిడి విద్యా సంస్థల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా సెలవురోజుల్లో కూడా ప్రత్యేక తరగతులు కొనసాగిస్తూ విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్నారని అన్నారు. దీనిపై తక్షణమే జిల్లా విద్య ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేకపోతే ధర్నాలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలపై బాలల హక్కుల సంఘం కూడా జోక్యం చేసుకొని విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు మహేష్, నవీన్, పవన్, వినయ్, ప్రవీణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న (13) ఎంఎల్‌హెచ్‌పి పోస్టుల కొరకు నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కోట చలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబిబిఎస్, బిఎఎంఎస్ పోస్టులకు మల్టీ జోనల్ పద్ధతిన, బిఎస్సీ, నర్సింగ్ పోస్టులకు జోనల్ పద్ధతిన నియామక ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. దరఖాస్తు కొరకు https://suryapet.telangana.gov.in వెబ్‌సైటు నందు పొందుపర్చినట్లు వివరించారు. పూరించిన దరఖాస్తులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో తేది. 19.12.2024 నుండి తేది. 23.12.2024 సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నందు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అదేవిధంగా రూ. 300ల డిడిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సూర్యాపేట పేరున దరఖాస్తుతోపాటు జతపర్చాలని తెలిపారు.

# గ్రామస్థాయి నుండి క్రీడాకారులను వెలికి తీయడమే చీఫ్ మినిస్టర్ కప్ లక్ష్యం

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : గ్రామస్థాయి నుండి క్రీడాకారులను వెలికి తీయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా చీఫ్ మినిస్టర్ కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చీఫ్ మినిస్టర్ కప్ క్రీడలు ఇంచార్జి ఆదాంబాబా, జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్‌లు తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి చెస్ క్రీడలను వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించాలంటే తప్పనిసరి క్రీడలను అలవర్చుకోవాలన్నారు. ముఖ్యంగా చెస్ క్రీడ మెదో సంపత్తి పెరిగి చదువులో రాణిస్తారన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెస్ క్రీడలకు ఎంతో అభినావ సంబంధం ఉందని, మేకల అభినవ్ చెస్ క్రీడల్లో రాణించి జాతీయస్థాయిలో రాణించినట్లు గుర్తు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా చెస్ ఆటలో భారతదేశం ముందు వరసలో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోలి పద్మ, అసోసియేషన్ కార్యదర్శి లోడే సతీష్, కోశాధికారి మురళి, నల్గొండ జిల్లా చెస్ కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, పీడీలు విశ్వజ్ఞచారి, వెంకటేశ్వర్లు, రామ్మోహన చారి, విజయ్‌కుమార్, నాగేందర్, ఉపాధ్యాయులు అరుణ, భారతి, బిక్షం, వెంకటేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

## – పేద ప్రజలకు ఆసరాగా డెక్కన్ సిమెంట్ ఉచిత వైద్య శిబిరాలు



పాలకవీడు,మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని,పేద ప్రజలకు ఆసరాగా డెక్కన్ సిమెంట్ పరిశ్రమ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాసరాజు,చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్.నాగమల్లేశ్వరరావులు అన్నారు.బుధవారం మండలంలోని భవానీపురంలో డెక్కన్ సిమెంట్ పరిశ్రమ యజమాన్యం వారి ఆధ్వర్యంలో మిర్యాలగూడ బాలాజీ వల్టీ స్పెషాల్టీ హాస్పటల్స్ వైద్య నిపుణులతచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుని రెండు నెలలకొకసారి సూపర్ మల్టీస్పెషాల్టీ వారి అనుభవ జ్ఞులైన వైద్య నిపుణులచే వివిధ రకాల జబ్బులకు సంబంధించి వైద్యులను పిలిపించి సంస్థ తరపున మున్ముందు మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వారు తెఉలిపారు. విద్యార్థినులకు ఋతుచక్రంపై, ఆరోగ్య జాగ్రత్త గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలాజీ హాస్పటల్స్ డాక్టర్లు పిల్లల, కంటి, దంత సమస్యలు, స్త్రీ సంబంధిత సమస్యలు, సాధారణ సమస్యలతో వచ్చిన రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డెక్కన్ సిమెంట్ పరిశ్రమ వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేయడంతో పాటు ఆహారం, నీటి, రవాణా సౌకర్యాలు కల్పించారు. వైద్య శిబిరానికి సమీప గ్రామాల నుండి సుమారు 300 మంది రోగులకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు పరిశ్రమ అధికారులు తెలిపారు.

## కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేస్తున్న

# వేదిరే బ్రదర్స్ సేవలు మరువలేనివి

## ఎస్సై ఇరుగు రవి

మునుగోడు.మేజర్ న్యూస్: కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేస్తున్న వెదిరే బ్రదర్స్ సేవలు మరువలేనివి అని మునుగోడు ఎస్సై ఇరుగు రవి అన్నారు. బుధవారం మండలంలోని కొంపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2 లక్షల రూపాయల నిధులతో విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్న స్టేజి నిర్మాణానికి వెదిరే పూల ఫౌండేషన్ సభ్యులతో కలిసి భూమి పూజ చేసి ఆయన కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంపల్లి గ్రామ అభివృద్ధికి నిరంతరం వెదిరే బ్రదర్స్ చేస్తున్న సేవలను ఆయన కోనియాడారు. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా ఆదుకునే గోప్ప మనవత్వం గల బ్రదర్స్ గ్రామంలో పుట్టడం అదృష్టం అన్నారు. గ్రామంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కోసం తన తల్లి పూలమ్మ ఫౌండేషన్ నిధులతో ఇప్పటికే ఉన్నత పాఠశాలలో చాలా అభివృద్ధి చేసారన్నారు. అందుకు కొంపల్లి గ్రామ ప్రజలు రుణపడి ఉండాలన్నారు. అనంతరం గ్రామస్తులు ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజయేంద్ర రెడ్డి ఎస్సై రవిని మరియు మండల విద్యాధికారి కత్తుల రవీందర్‌లను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందలు తెలపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి గ్రామం రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజయేందర్ రెడ్డి , మండల విద్యాధికారి కత్తుల రవీందర్, మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, మాజీ బోయపర్థి, లింగయ్య, జడ్పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు వెంకటనారాయణ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మొగుదాల శ్యాముల, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షుడు బోయపర్తి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దామ్ యాదయ్య, జిడిమడ్ల యాదయ్య, బోయపర్తి సైదులు, బాజా మనోజ్, వీరమల్ల అశోక్, జీడిమడ్ల దశరథ, మొగుదాల శివగౌడ్ పాల్గోన్నారు.



# రేపు అసెంబ్లీ ముట్టడిస్తాం

**మాలమనాడు**



దేవరకొండ, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తే సహించేది లేదని మాలమనాడు నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ యేకుల రాజారావు, నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షుడు బోయిని చంద్రమౌళి అన్నారు. దేవరకొండలో జరిగిన మాలమనాడు దేవరకొండ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ ఎకసభ్య కమిషన్ రిపోర్టు రాకముందే, ఇటీవల మాదిగల మీటింగ్‌లో పాల్గొని, మాట్లాడిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, ఎస్సి రిజర్వేషన్లు ఇరువై ఐదు శాతం పెంచకుండా, ప్రైయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల ఐక్యతను దెబ్బతీస్తున్న బిజెపి మోడీ ప్రభుత్వం వైఖరికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా లక్షల మందితో నేడు చలో అసెంబ్లీ ముట్టడికి పిలిపిస్తున్నట్లు వారు పిలుపునిచ్చారు. వర్గీకరణ ఎట్టి పరిస్థితుల్లో సహించబోమన్నారు. సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నామని, అది తీర్పు కాదు సూచన మాత్రమేనని వారు అన్నారు. వర్గీకరణ వ్యతిరేకంగా పార్లమెంట్లో చర్చలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ కార్యదర్శి మేడ సైదులు, దళిత రత్న అవార్డు గ్రహీత నూనె సురేష్, నంది వెంకటయ్య, వెంకటేష్, చేపూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# నిధులు కాజేసిన దేవాదాయ ఈ.ఓను అరెస్ట్ చేయాలి

**జి.గోవర్ధన్**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్రీయ శ్రీరాంసేన ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ వారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. నల్గొండ జిల్లాలో గల శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానం ధర్వేశిపురం నందు మరియు నల్గొండ జిల్లా నడిబొడ్డున ఉన్నటువంటి సీతారామచంద్రస్వామి దేవాలయం రామగిరి నందు భక్తులు ఇచ్చినటువంటి విరాళాల నిధులను ఈవో, 31-6-2024, నాడు భువనగిరి జిల్లాకు బదిలీపై వెళ్లిన మాజీ నల్గొండ డివిజన్ ఇన్స్‌పెక్టర్, బ్యాంక్ చెక్కులపై సంతకాలు చేసుకొని నిధులు కాజేస్తున్నారని గత మూడు నెలలుగా ఆరోపణలు వస్తున్నాయి ఇట్టి విషయంపై ఈరోజు నల్గొండ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ గారిని కలిసి రాష్ట్రీయ శ్రీరాంసేన, వ్యవస్థాపక అధ్యక్షులు జల్లెల గోవర్ధన్ యాదవ్ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ దేవాలయాల్లో అక్రమంగా నిధులు కాజేస్తున్న వారిపై ఈవో మరియు మాజీ నల్గొండ డివిజన్ ఇన్స్‌పెక్టర్, పై, ఆలయాల బ్యాంకు అకౌంట్ వివరాలపైన పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపించి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వారు అవినీతి అక్రమాలు చేసినట్టుగా విచారణలో తేలితే వారిని విధుల నుంచి తొలగించాలని కూడా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎనగొందుల సురేష్,శివ, కరుణాకర్, కిరణ్, వెంకట్, మరియు రాష్ట్రీయ శ్రీరాంసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా టీడీపీ సభ్యత్వం

**గుండు వెంకటేశ్వర్లు**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ సభ్యత్వాల పైన ముఖ్య నాయకులతో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి మాజీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి హాజరై సభ్యత్వాల పై సమీక్ష చేసి ఇంకా సభ్యత్వాలను ముమ్మరంగా చేసి, ఇతరులతో సభ్యత్వాలు చేయించాలని పార్టీ నాయకులను కోరినారు. అదేవిధంగా నల్గొండ మాజీ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు బెస్త మాట్లాడుతూ గతంలో పార్టీ సభ్యత్వం ఉన్నవారు రెన్యూవల్ చేసుకోవాలి నూతనంగా పార్టీ అభిమానులు సభ్యత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో నాయకులూ కూరెళ్ల విజయ్ కుమార్, భూతం వెంకటయ్య, భూతం మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి దేవాలయంలో దనుర్మాస ఉత్సవాలు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ : పట్టణంలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న 'దనుర్మాస ఉత్సవాలు బు'దవారం మూడవ రోజుకు చేరుకున్నాయి.ప్రముఖ ఆ'ద్యాత్మికవేత్త,ఆలయ ప్ర'దాన అర్చకులు కష్ణమాచార్యులు పాసురం చక్కగా పఠించి భక్తులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. గోదాదేవి ఆరా'దకులు గుండా సుశీలమ్మ ఆ'ద్వర్యంలో మహిళలు వేకువజామునే దేవాలయానికి వచ్చి తిరుప్పావై పట్టించినారు. కార్యక్రమంలో వై.వి రామారావు, మా'దవి,పద్మ, విజయ,శారద, ఉమా, రాజు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో రామకష్ణకు ఘన నివాళి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్: గరిడేపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామ మాజీ సర్పంచ్, లయన్స్‌క్లో సభ్యుడు లింగోయిన రామకష్ణ బు'దవారం అనారోగ్యంతో మతి చెందాడు.లయన్ క్లో ఆఫ్ నేరేడుచర్ల వారి ఆ'ద్వర్యంలో రామకష్ణ మతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా లయన్స్‌క్లో సభ్యులు మాట్లాడుతూ రామకష్ణ మతి "'దాకరమని,లయన్స్‌క్లో కోశా'దికారిగా సేవలందించారని కొనియాడారు.కార్యక్రమంలో లయన్స్‌క్లో జోన్ చైర్‌పర్సన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, లయన్స్‌క్లో పట్టణ అ'ద్యఁలు జిలకర్ర రామస్వామి పూర్వ అ'ద్యఁలు కొణతం సీతారాంరెడ్డి, సుంకర క్రాంతికుమార్,ఎడవల్లి సత్యనారాయణరెడ్డి, కందిబండ శ్రీనివాస్,పూర్ణచంద్రారెడ్డి, కనకయ్య, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ మెగా ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన




నేరేడుచర్ల,మేజర్‌న్యూస్: లయన్స్‌క్లో ఆఫ్ నేరేడుచర్ల వారి ఆ'ద్వర్యంలో బు'దవారం హైదరా'ద్ అపోలో హాస్పటల్ సౌజన్యంతో పట్టణంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,వైస్ చైర్‌పర్సన్ అలక సరిత, ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి, తహసీల్దార్ సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లో ఆ'ద్వర్యంలో పేదల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. మెగా ఉచిత వైద్య శిబిరంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాపోలు కరుణాకర్, ఆర్థోపెడిక్‌డాక్టర్ కిరణశర్మ, ఉద్దరాజులతో పాటు అపోలో ఆసుపత్రి వారు టుడిఎకో, ఈసీజీ,రక్త పరీఁలు, బీపీ,షుగర్ పరీఁలను రోగులకు నిర్వహించిన తగు సూచనలు అందచేశారు.ఆరోగ్య సమస్యలతో "'దపడుతున్న రోగులను గుర్తించి వారిని వెంటనే ఆసుపత్రిలో సంప్రదించాలని కోరారు.లయన్స్‌క్లో అ'ద్యఁడు జిలకర్ర రామస్వామి అ'ద్యఁతన జరిగిన కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ చైర్‌పర్సన్ బట్టు మ'దు, సత్యనారాయణరెడ్డి, కందిబండ శ్రీనివాస్,సుంకర క్రాంతికుమార్, కొణతం సీతారాంరెడ్డి,రాచకొండ అంజయ్య, రామన్న,గుండా సత్యనారాయణ, గుండ్రెడ్డి సైదిరెడ్డి,షేక్ యూసూఫ్,కీత కనకయ్య, పూర్ణ చంద్రారెడ్డి,మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు,చిత్రం విశ్వనా'దం, మాజీ జడ్‌పిటిసి రాపోలు నరసయ్య,డాక్టర్లు "నర్జి,నాగిని, సు'దాకర్,సైదా,ఆదిరెడ్డి,లక్ష్మారెడ్డి,యారవ సురేష్, వల్లంశెట్ల రమేష్‌బు,ఆకారం వెంకటేశ్వర్లు, సూరిబాబు పాల్గొన్నారు.

# దేశంలో సిపిఐ ది ఘనమైన చరిత్ర...

## నల్గొండలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు**




సూర్యాపేట, మేజర్‌న్యూస్ : భారతదేశంలో సిపిఐ పార్టీది ఘనమైన చరిత్ర అని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మబిక్షం భవన్‌లో పట్టణ కౌన్సిల్ సమావేశం దంతాల రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పాల్గొని మాట్లాడారు. భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో అగ్రభాగన నిలబడి జైలు జీవితాలు అనుభవించి, ప్రాణత్యాగాలకు సైతం వెనుకాడని పార్టీ సిపిఐ ది అని గుర్తు చేశారు. ఆనాటి నుండి నేటి వరకు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఘనత సిపిఐ పార్టీకి ఉందని కొనియాడారు. ఈనెల 26కు పార్టీ పుట్టి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా డిసెంబర్ 30న నల్గొండలో ఉమ్మడి జిల్లా భారీ బహిరంగ సభ వేడుకలకు భారీగా కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేడు మతోన్మాదులు, విచిన్నకార శక్తుల భారీ నుండి దేశాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత నేటి యువతరంపై ఉన్నదని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో పట్టణ కార్యవర్గ సభ్యులు దోరెపల్లి శంకర్, చామల అశోక్ కుమార్, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, జి రాజారామ్, పట్టణ కౌన్సిల్ సభ్యులు ఎండి పాషా, పెంద్ర కృష్ణ, ఎడవెల్లి శ్రీకాంత్, వాడపల్లి వెంకన్న, వాడపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి అర్బన్ బ్యాంక్ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి

## పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అందిస్తున్న అదునాతన సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ అన్నారు. బుధవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని బ్యాంకు కార్యాలయంలో ఇటీవల ఖాతాదారుడైన కుడికాల వెంకటేష్ మరణించడంతో ప్రమాద బీమా న్యూ ఇండియా ఇన్సూరెన్స్ వారి సౌజన్యంతో ఖాతాదారునికి, వాటాదారునికి అందిస్తున్న జిజెపిఎ, జెపిఏక్లైమ్ అయిన మొత్తం రూ.1,25000ల చెక్కును కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఖాతాదారులకు అందిస్తున్న అధునాతన సేవలను, ఇన్సూరెన్స్ పాలసీలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలే హరిశంకర్, సురపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్ల స్వామి, మక్తాల నరసింహ, బిట్టు భాస్కర్, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, మేనేజర్ రచ్చ శ్రీనివాస్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల

# నూతన భవనాలకు నిధుల మంజూరీ పట్ల హర్షం

## - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర నీటిపారదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలలకు నూతన భవ నాల కోసం రూ.11కోట్ల 90 లఁలు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఁాక్ కాంగ్రెస్ అఁద్యఁడు, మాజీ సర్పంచ్ అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ బుఁదవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఁదికారంలోకి వచ్చిన నాటి నుండి మంత్రిగా ఁఁద్యతలు చేపట్టిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి నియోజకవర్గంలో నీటి పారుదల,విద్యా, వైద్యం,గహ నిర్మాణం,రవాణా సౌకర్యం వంటి రంగాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అఁదిక మొత్తంలో నిఁదులు మంజూరు చేశారన్నారు. మంత్రి ఉత్తమ్‌తోనే నియోజకవర్గ అభివద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గ అభివద్ధి కోసం మంత్రి ఉత్తమ్ నిరంతరం కషి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుండి అనేక నిఁదులు తీసుకరావడం హర్షించదగ్గ విషయమన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రావుల రమేష్



మునుగోడు.మేజర్ న్యూస్ః మండలంలోని వెల్మకన్నె గ్రామానికి చెందిన వరికుప్పల మహేష్ వివాహం బుధవారం ఓ ఫంక్షన్ హాల్‌లో జరుగగా గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్ వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను అశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల శ్రీరాములు, నగేష్, సునీల్, నవీన్, రాజు, రవిశంకర్, గణేష్, తదితరులు పాల్గోన్నారు.

## గుర్రంపోడు మండలంలో నిర్వహిస్తున్న

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : జున్నాయి చింత గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న ఇండ్లకు వెళ్లి దరఖాస్తుదారు పేర్లు, ఇప్పటివరకు గ్రామంలో నిర్వహించిన సర్వే వివరాలు, తదితర వివరాలను పంచాయతీ సెక్రటరీ స్వీటీ, ఎంపీడీవో మంజుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కాగా జిన్నాయి చింత గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 177 మంది దరఖాస్తు చేసుకోగా, ఇప్పటివరకు 77 దరఖాస్తుల వివరాలను తనిఖీ చేసి అప్లోడ్ చేయడం జరిగిందని, తక్కినవి అప్లోడ్ చేయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. పూర్తి వివరాలు అప్‌లోడ్ చేసిన తర్వాతే యాప్‌లో సబ్మిట్ చేయాలని, లేనట్లయితే ఇబ్బందులు తలెత్తుతాయని కలెక్టర్ సూచించారు. తప్పనిసరిగా దరఖాస్తుదారుకు సంబంధించిన ఫోటోతో సహా ఇంటి ధ్రువపత్రాలు, ఒక వేళ కొత్తగా ఇల్లు నిర్మించుకునేలా ఉంటే కొత్త ఇంటి స్థలానికి సంబంధించిన వివరాలను అప్లోడ్ చేయాలని చెప్పారు. సర్వే సమయంలో దరఖాస్తుదారులు సర్వే బృందానికి అందుబాటులో ఉండాలని చెప్పారు.



దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఎంపీ ఓ పద్మ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఇథనాల్ అనుమతులన్నింటినీ రద్దు చేసేంతవరకు ఐక్యంగా ఉద్యమిస్తాం

## ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ పిలుపు



మోతే, మేజర్‌న్యూస్ : ఇథనాల్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు అయ్యేంతవరకు ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఐక్యంగా పోరాటాలు చేస్తామని నాయకులు పిలుపు నిచ్చాయి. బుధవారం మోతే మండలం సర్వారం గ్రామంలో ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ గ్రామ జనరల్ బాడీ సమావేశం జరిగింది. సందర్భంగా ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ మోతే మండలం రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీ పనులు పూర్తి అయితే చుట్టుపక్కన గ్రామాలైన ఆత్మకూర్ (ఎస్) మండలంశెట్టి గూడెం, కోట పహాడ్, మోతే మండలం సర్వారం, కూడలి, అప్పన్నగూడెం, బురకచర్ల, గోల్ తండా, మేకల పాటి తండా, సిరికొండ గ్రామాలతో పాటు అనేక గిరిజన తండాలు, వీటితో పాటు చుట్టుపక్కన ఉన్న అనేక గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్యం పైఇథనాల్ కంపెనీ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు.ఈ ఇథనాల్ కంపెనీ కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధుల తో పాటు గుండె, మెదడు, కిడ్నీ, లివర్ తదితర వ్యాధులకు గురై ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం నెలకొని ఉందన్నారు. దీని మూలంగా భవిష్యత్తులో చుట్టూ 20 కిలోమీటర్ల మేర మనుషులు బతికే పరిస్థితి ఉండదన్నారు. ఈ ఫ్యాక్టరీ కాలుష్యం మూలంగా రైతుల పంటలు పూర్తిగా నాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బంగారం పండే పంట భూములు బీడు భూములుగా మారే పెను ప్రమాదం ఉందన్నారు. ఈ ఫ్యాక్టరీ నుండి విడుదల అయ్యే వ్యర్థాలను పక్కనే ఉన్న పాలేరు రిజర్వాయర్‌లోకి వదిలితే చుట్టుపక్కన ఉన్న భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోయి నీరు కలుషితంగా మారి ప్రజలు, రైతులు, పశువులు, చేపలు, మూగజీవులు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయమై తక్షణమే అధికార ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా 24మందితో ఎన్ఎంకె ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా నాయకులు మండారి డేవిడ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీజిల్లా నాయకులుమట్టిపల్లి సైదులు, నారబోయిన వెంకట్ యాదవ్, ఆవుల నాగరాజు యాదవ్, నల్లెడ మాధవరెడ్డి, గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, కాకి సురేందర్ రెడ్డి, కాంపాటి దిలీప్, కాకి నారాయణ రెడ్డి, జంపాల స్వరాజ్యం, అలుగుబెల్లి వెంకటరెడ్డి, పోడపంగి ముత్తయ్య, నాయకులు వెంకటేశ్వరరావు, మేకల గురుకిష్ణ, ఉప్పుల మధు యాదవ్, మేకల శ్రీనివాస్ యాదవ్, పల్స మల్సూర్, వీరబోయిన లింగ యాదవ్, మేకల రామన్న, బాలాజీ నాయక్, శ్రీను ఉప్పుల సందీప్ పాల్గొన్నారు.

# చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : అదానీ పై జేపీసి విచారణ, మణిపూర్‌లో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో మోదీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రుల తో పాటు లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవతం చేశారు.

